***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-30-9, Akulavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# CPI(M) - CPI

ప్రచురణార్థం/ప్రసారార్థం : 

విజయవాడ,
**తేది : 13 మే, 2023.**

## కర్నాటక ఎన్నికల ఫలితాల పట్ల సిపిఐ(ఎం) – సిపిఐ హర్షం. మన రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు బిజెపితో అంటకాగడం మాని రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలి

కర్నాటక అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘోరంగా ఓడిపోవడం పట్ల సిపిఐ(ఎం), సిపిఐ రాష్ట్రకమిటీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. బిజెపి నిరంకుశ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది. దీన్ని గుణపాఠంగా తీసుకుని మన రాష్ట్రంలో కూడా ప్రధాన రాజకీయ పార్టీలు అవకాశవాదంతో బిజెపితో అంటకాగడం మానుకొని ఆంధ్రప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కోరుతున్నాము.

మన రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు తమ అవకాశవాదంతో బిజెపితో కలిసి అంటకాగుతున్నాయి. మోడీని ప్రసన్నం చేసుకోవడానికి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేసే దాడులకు భయపడి ఏంచెప్పినా తాళం వేస్తున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే వారి స్వప్రయోజనాలకే విలువిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా మత ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్న బిజెపికి మద్దతునిస్తున్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలతోనైనా ఈ పార్టీలు కళ్ళు తెరవాలి. బిజెపి చేస్తున్న మోసాన్ని, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నిలదీయాలని, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పూనుకోవాలని కోరుతున్నాము.

దేశ రాజకీయాలలో ఈ ఫలితాలు ఒక మలుపు. కేంద్రంలో బిజెపి నిరంకుశ పాలనకు ఘోరీ కట్టడానికి కర్నాటక ఎన్నికల ఫలితాలే నాంది. ఇప్పటికే మహారాష్ట్రలో అనైతికంగా శివసేన ప్రభుత్వాన్ని కూల్చడంపై గవర్నర్, స్పీకర్‌లకు సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టింది. మన రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

Ramakrishna

**(కె.రామకృష్ణ)**
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

**(వి.శ్రీనివాసరావు)**
సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి